
సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
మంగళవారం । 24 । సెప్టెంబర్ । 2024



సోమశిలలో 51.25 టీఎంసీలు

సోమశిల: జలాశయంలో సోమవారం సాయంత్రానికి 51.25 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పైతట్టు ప్రాంతాల నుంచి 13,500 క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చి చేరుతోంది.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10గ్రాములు)	రూ.76,900
22 క్యారెట్లు ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.6,980
3శాతం జీఎస్టీతో	రూ.7,190
నవర (8గ్రా)	రూ.57,520

గరిష్టం/కనిష్టం
36.1 /26.9

వాతావరణం

జిల్లాలో మంగళవారం అక్కడక్కడా చిరు జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. సోమవారం గాలిలో తేమ 56 శాతంగా నమోదైంది.

న్యూస్‌రీల్

కాకాణికి శుభాకాంక్షలు తెలిపిన అరుణమ్మ



కాకాణికి పుష్పగుచ్ఛం ఇస్తున్న అరుణమ్మ, విజయకుమార్‌రెడ్డి

నెల్లూరు (బారకాసు): వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, పార్టీ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి విజయకుమార్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కాకాణి నివాసంలో సోమవారం వారు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

మరణించిన వీఆర్‌ఓకు బదిలీ ఉత్తర్వులు

ఆత్మకూరు రూరల్: మండలంలోని నువ్వూరుపాడు గ్రామానికి చెందిన చల్లా పెంచల నరసింహారెడ్డి ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని నెల్లూరుపాళెం వీఆర్‌ఓగా పనిచేస్తూ అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందారు. అయితే జిల్లా వ్యాప్తంగా జరిగిన వీఆర్‌ఓల బదిలీల్లో భాగంగా సదరు వీఆర్‌ఓను మండలంలోని రామస్వామిపల్లికి బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయమై రెవెన్యూ వర్గాలతో పాటు స్థానిక ప్రజలు విస్తుపోయారు. ఇదే విషయమై ఆత్మకూరు తహసీల్దారు సుధీర్‌ను వివరణ కోరగా బదిలీ ఉత్తర్వులు జారీ చేసింది తమ పరిధిలో కాదని, విచారించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పైరవీలకే పెద్దపీట

- 287 మంది వీఆర్‌ఓలు, 70 మంది ఆర్‌ఐలు బదిలీలు

నెల్లూరు(దర్గామిట్ట): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ నేతలు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల దగ్గర నుంచి అంగన్‌వాడీ ఆయాలు, మధ్యాహ్న భోజన నిర్వాహకుల పోస్టులకు పార్టీకి అనుకూలంగా ఉండే వారిని ఎంపిక చేసుకుంటున్నారు. సోమవారం రెవెన్యూశాఖలో జరిగిన ఆర్‌ఐ, వీఆర్‌ఓల బదిలీలకు భారీగా సిఫార్సు లేఖలు వచ్చాయి. 287 మంది వీఆర్‌ఓలు, 70 మంది ఆర్‌ఐలకు బదిలీలు జరిగాయి. జిల్లాలో ఐదేళ్ల సర్వీసు పూర్తయిన వారు బదిలీలకు అర్హులైతే పాలనా సౌలభ్యం నిబంధనతో జీరో సర్వీసు ఉన్నా బదిలీలు చేయడం గమనార్హం. రెవెన్యూ శాఖలో రిక్వెస్ట్ బదిలీలకు దరఖాస్తులు ఎక్కువ సంఖ్యలో ఉన్నా ఐదేళ్ల సర్వీసు పూర్తి కాకపోయినా కొన్ని స్థానాల్లోకి బదిలీ చేశారు.

ఎంపీడీఓల బదిలీలు

నెల్లూరు(దర్గామిట్ట): జిల్లాలో 20 మంది ఎంపీడీఓలను బదిలీ చేస్తూ జెడ్పీ సీఈఓ కన్నమనాయుడు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీహరిని కోవూరు నుంచి బుచ్చిరెడ్డిపాళేనికి, ప్రత్యూషను ముత్తుకూరు నుంచి కలిగిరికి, బ్రహ్మయ్యను కొండాపురం నుంచి జలదంకికి, ఆనంగి మధుసూదన్‌రావును అనంతసాగరం నుంచి గూడూరుకు, వెంకటేశ్వర్లును మనుబోలు నుంచి దగదర్తికి, భవానీని కోట నుంచి రాపూరుకు, ప్రమీలారాణిని సూళ్లూరుపేట నుంచి పెళ్లకూరుకు, సెలవులో ఉన్న భాస్కర్‌ను సీతారామపురానికి, వెంకటేశ్వరరావును గూడూరు నుంచి తోటపల్లిగూడూరుకు, సురేష్‌బాబును పెళ్లకూరు నుంచి నాయుడుపేటకు, కె.ప్రసన్నకుమారిని దక్కిలి నుంచి ఏఎస్‌పేటకు, గోవర్ధన్‌ను కలువాయి నుంచి దొరవారిసత్రానికి, రజనీకాంత్‌ను ఓజిలి నుంచి అల్లూరుకు, నరసింహారావును బుచ్చిరెడ్డిపాళెం నుంచి పొదలకూరుకు, సుబ్బారావును బోగోలు నుంచి కొడవలూరుకు, సుబ్రహ్మణ్యంను కొడవలూరు నుంచి బోగోలుకు, కె.శాలెట్‌ను చిట్టమూరు నుంచి సంగంకు, నాగమణిని మర్రిపాడు నుంచి ముత్తుకూరుకు, టి.నాగేష్ కుమారిని పొదలకూరు నుంచి విడవలూరుకు, సాయిని చిల్లకూరు నుంచి వాకాడుకు బదిలీ చేశారు.


కందుకూరు ఎంవీఐ నెల్లూరుకు బదిలీ



ఎంవీఐ రఫీ

నెల్లూరు (టౌన్): రవాణా శాఖలో కందుకూరు ఎంవీఐ ఎండీ రఫీ నెల్లూరుకు బదిలీ అయ్యారు. ఆదివారం రాత్రి ఈ మేరకు ఉత్తర్వులను రాష్ట్ర కమిషనర్ విడుదల చేశారు. కందుకూరుకు ఎవరినీ నియమించలేదు. రెండు రోజుల్లో ఆయన నెల్లూరులో బాధ్యతలు స్వీకరించనున్నారు.

రైతు చూపు... ఆయిల్‌పామ్ వైపు



సాంప్రదాయక పంటల సాగులో ఆశించిన మేరకు లాభాలు లేకపోవడంతో రైతులు ప్రత్యామ్నాయ పంటలపై ఆసక్తి చూపుతున్నారు. అలాంటి వాటిలో ఒకటైన ఆయిల్‌పామ్ సాగుపై జిల్లాలోని మెట్ట ప్రాంత మండలాల రైతులు ఇటీవల ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు పలు రకాల రాయితీలు ఇస్తోంది. దీంతో నాలుగేళ్ల నుంచి లాభాలు ఆశాజనకంగా ఉండటంతో రైతులు మక్కువ చూపుతున్నారు.



ఆయిల్‌పామ్‌లో అంతరపంటగా వేరుశెనగ సాగు



వింజమూరులో సాగులో ఉన్న ఆయిల్‌పామ్ తోట

- తోటల సాగుపై పెరుగుతున్న ఆసక్తి
- రాయితీలతో ప్రభుత్వాల ప్రోత్సాహం
- నాలుగేళ్ల నుంచి స్థిరంగా ధరలు
- లాభాలు గడిస్తున్న రైతులు
- మెట్ట ప్రాంతంలో పెరుగుతున్న సాగు విస్తీర్ణం

ఉదయగిరి: అంతర్జాతీయంగా చోటు చేసుకుంటున్న వివిధ పరిణామాల నేపథ్యంలో గత ఏడాది నుంచి నూనెల ధరలు పెరిగాయి. ఇటీవల కూడా ప్రభుత్వం దిగుమతి సుంకం పెంచడంతో నూనెల ధరలకు రెక్కలు వచ్చాయి. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు ఒకప్పుడు బాగున్నా కొనుగోలు ధర గిట్టుబాటు కాకపోవడంతో రైతులు నిరాశ చెందారు. దీంతో సాగు విస్తీర్ణం బాగా పడిపోయింది. గత నాలుగేళ్ల నుంచి ఆయిల్‌పామ్ ధరలు బాగా పెరుగుతుండటంతో సాగు విస్తీర్ణం కూడా అధికమవుతోంది. దీనికి తోడు ప్రభుత్వం రైతులకు వివిధ రాయితీలు కల్పిస్తుండటంతో వాటి సాగుపై రైతులకు క్రమేణా ఆసక్తి పెరుగుతోంది. ఒకప్పుడు సాంప్రదాయక వేరుశెనగ, నువ్వులు, కుసుమ నూనెలు మాత్రమే వాడేవారు. కాలక్రమేణా అనేక మార్పులు వచ్చాయి. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగులోకి వచ్చింది. నెల్లూరు జిల్లా రైతులు ఈ సాగుపై మొగ్గు చూపి కొత్తదనాన్ని ఆహ్వానించారు.

25 ఏళ్లుగా జిల్లాలో సాగు

ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు గత పాతికేళ్ల నుంచి ఉంది. అయితే మధ్యలో కొంతకాలం ధరలు పడిపోవడంతో రైతులు ఆయిల్‌పామ్‌కు క్రాప్ హాలిడే ప్రకటించారు. తోటలు తొలగించి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేశారు. నాలుగేళ్ల నుంచి ప్రభుత్వాలు గిట్టుబాటు ధరలు కల్పించడంతో పాటు రాయితీలు ఇవ్వడంతో ఉమ్మడి జిల్లాలో సుమారు 3 వేల ఎకరాల వరకు ఆయిల్‌పామ్ తోటలను రైతులు సాగు చేస్తున్నారు.

ప్రభుత్వ రాయితీలు ఇలా

ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వాలు ఏడాదికి రూ.5,200 (ఎకరాకు) చొప్పున నాలుగేళ్లకు రూ.21 వేలు సబ్సిడీ ఇస్తోంది. అంతర పంటల కోసం మరో నాలుగేళ్ల పాటు రూ.21 వేలు ఇస్తున్నాయి. ఇందులో కేంద్రం వాటా 70 శాతం, రాష్ట్రం వాటా 30 శాతం ఉంది.

నాలుగేళ్లకే కోత

ఆయిల్‌పామ్ మొక్కలు ఎకరానికి 57 చొప్పున ట్రయాంగిల్ పద్ధతిలో నాటుకోవాలి. నాలుగేళ్లకు గెలలు కాపునకు వస్తాయి. కొన్ని తోటల్లో భూసారం, యాజమాన్య పద్ధతులు, పంట ఎదుగుదలను బట్టి మూడేళ్లకు కూడా గెలలు వస్తాయి. కాపు ప్రారంభమైన మొదటి ఏడాది 3 నుంచి 4 టన్నులు దిగుబడి వస్తుంది. ప్రతి ఏడాది దిగుబడి పెరుగుతుంది. ఎనిమిదేళ్ల వయస్సు గల తోటలో అయితే 10 నుంచి 14 టన్నుల దిగుబడి వస్తుంది. ప్రతి 15 రోజులకు ఒకసారి గెలలు కోసి మార్కెట్‌కు పంపుతారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వింజమూరు, గూడూరు, పొదలకూరు ప్రాంతాల్లో ఆయిల్‌పామ్ సేకరణ కేంద్రాలు ఉన్నాయి. ఇక్కడ సేకరించిన పంటను పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు సమీపంలోని పెదవేగిలో ఉన్న ఫ్యాక్టరీకి తరలిస్తారు. వచ్చే ఏడాది నుంచి కలిగిరి మండలం కొత్తపల్లి సమీపంలో ఫ్యాక్టరీ అందుబాటులోకి రానుందని తెలుస్తోంది.

నర్సరీల్లో మొక్కలు

ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులు కలెక్షన్ పాయింట్లను సంప్రదిస్తే మొక్కలు సరఫరా చేస్తారు. ప్రస్తుతం వింజమూరులో కూడా ఓ నర్సరీలో మొక్కలు అందుబాటులో ఉన్నాయి. ఒక్కొక్క మొక్క రవాణా ఖర్చులు కలుపుకొని రూ.225 వరకు పడే అవకాశం ఉంది. పక్క జిల్లాల నుంచి కూడా మొక్కలు అందుబాటులో ఉన్నాయి.

అదనపు ఆదాయం

నాలుగేళ్లకు కాపునకు వచ్చే ఆయిల్‌పామ్ తోటల్లో మూడేళ్లపాటు అంతర పంటలు వేసుకునేందుకు అవకాశం ఉంది. పత్తి, వేరుశెనగ, జామ, కోకో వంటి మెట్ట పైర్లు సాగు చేస్తూ రైతులు అదనపు ఆదాయం పొందుతున్నారు. అంతర పంటలను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నందున అన్నదాతలకు అదనపు ఉపయోగంగా మారింది. ఉదయగిరి నియోజకవర్గంలో వింజమూరు, దుత్తలూరు, జలదంకి, కొండాపురం మండలాల్లో సాగు విస్తీర్ణం క్రమంగా పెరుగుతోంది.

ధర ఎలా ఉందంటే..

నాలుగేళ్ల నుంచి గిట్టుబాటు ధర ఉండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆయిల్‌పామ్ గెలలకు టన్ను రూ.13,500 ధర ఉంది. ప్రతి మూడు నెలలకు ఒకసారి ధరలు మార్పులు ఉంటాయి. రైతుల వద్ద కొనుగోలు చేసిన పది రోజుల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నారు.



కోతకు వచ్చిన గెలలు మార్కెట్‌కు తరలింపు

ఉమ్మడి జిల్లాలో తోటలు
3 వేల ఎకరాల్లో

సాగు చేస్తున్న మండలాలు

వింజమూరు, కొండాపురం, దుత్తలూరు, జలదంకి, ఆత్మకూరు, ఏఎస్‌పేట, వెంకటాచలం, పొదలకూరు, చేజర్ల, కలువాయి, దగదర్తి, బుచ్చి, బాలాయపల్లి, వెంకటగిరి, దొరవారిసత్రం.

గిట్టుబాటుగానే ఉంది



గత నాలుగేళ్ల నుంచి గిట్టుబాటు ధర బాగానే ఉంది. గతంలో ధర లేక పోవడంతో ఇబ్బంది పడ్డాం. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. గత ఏడాది టన్ను ధర రూ.15వేల వరకు అమ్మినాము. ఈ ఏడాది కూడా ధర నిలకడగా ఉంది. ఇవే ధరలు కొనసాగితే రైతులకు లాభాలు ఉంటాయి.

– గూడ నర్సారెడ్డి, రైతు

ఆసక్తి చూపుతున్న రైతులు



ఆయిల్‌పామ్ విస్తీర్ణం మూడేళ్ల నుంచి బాగా పెరుగుతోంది. ప్రభుత్వ రాయితీలతో పాటు, కొనుగోలుకు కంపెనీలు కూడా పోటీ పడుతుండటంతో ధరలు బాగా పెరుగుతున్నాయి. కలెక్షన్ పాయింట్లు కూడా రైతులకు ఉపయోగ పడుతున్నాయి. రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇస్తూ వారిని ప్రోత్సహిస్తున్నాం.

– సాహిల్, ఉద్యాన అధికారి, వింజమూరు

అధికార పార్టీ నేతల బరితెగింపు

- సాగు భూమిని అక్రమంగా తవ్వేశారు
- అడిగితే అంతు చూస్తామంటూ బెదిరిస్తున్నారు
- రూరల్ పోలీసులకు ఫిర్యాదు



రూరల్ పోలీస్‌స్టేషన్ వద్ద బాధితులు

నెల్లూరు సిటీ: అధికార పార్టీ నాయకులు బరితెగిస్తున్నారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీంతో బాధితులు పోలీస్ అధికారులను ఆశ్రయిస్తున్నారు. '18 సంవత్సరాలుగా సాగు చేస్తున్న మా భూమిని కొందరు అధికార పార్టీ నాయకులు ఆక్రమించి గ్రావెల్ తవ్వకాలు జరిపారు. ఇదేంటని ప్రశ్నిస్తే మీ అంతు చూస్తామని బెదిరిస్తున్నారు' అని పలువురు సోమవారం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం మేరు.. నెల్లూరు రూరల్ మండలం దొంతాలి గ్రామానికి చెందిన వెంకయ్య, రామసుబ్బమ్మ దంపతులు రెండెకరాల భూమిని 18 సంవత్సరాలుగా సాగు చేస్తున్నారు. అదే గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు ఎస్.సునీల్, వెంకటేశ్వర్లు, శంకరయ్య వారి భూమిని ఆక్రమించి గ్రావెల్ తవ్వకాలు చేస్తున్నారు. అదే భూమిలో రెండు బోర్లు కూడా వేశారు. ఈ విషయమై అడిగితే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండని, మా జోలికి వస్తే చంపేస్తామని బెదిరించారని బాధితులు వాపోయారు. తమపై తప్పుడు ఆరోపణలతో పోలీస్‌స్టేషన్‌లో కేసులు పెట్టారన్నారు. దీంతో కోర్టును ఆశ్రయించామన్నారు. అయినా పట్టించుకోకుండా కబ్జాదారులు ఆ పొలం మాదే.. దాని వద్దకొస్తే నరికేస్తామని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై గతంలోనే ఎస్పీని సంప్రదించామన్నారు. బాధితుల వెంట విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు శేషం సుదర్శన్ ఉన్నారు.

గంజాయిని సమూలంగా నిర్మూలిద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, పక్కన ఎస్పీ కృష్ణకాంత్, ఏఎస్పీ సౌజన్య

- రౌడీషీటర్లందరికీ కౌన్సెలింగ్ ఇవ్వండి
- కేసులున్న వ్యక్తులను బైండోవర్ చేయాలి
- పోలీసులతో సమీక్షలో ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

నెల్లూరు సిటీ: జిల్లాలో గంజాయి సమూలంగా నిర్మూలించాలని, వాటి మూలాలతో సహా ఛేదించాలని గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ కృష్ణకాంత్‌లు పేర్కొన్నారు. నగరంలోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్‌హాల్‌లో పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఐజీ, ఎస్పీలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజీ త్రిపాఠి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ, నేర నిర్మూలనలో సమర్థవంతంగా పనిచేస్తున్నారని ఎస్పీ కృష్ణకాంత్‌ను అభినందించారు. లోక్ అదాలత్ కేసుల పరిష్కారంలో నెల్లూరు జిల్లా రాష్ట్రంలోనే ప్రథమస్థానం సాధించిందన్నారు. ముత్తుకూరు పరిధిలో జరిగిన దోపిడీ కేసును గంటల వ్యవధిలో ఛేదించడంలో అద్భుతంగా పనిచేశారని కొనియాడారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, అన్ని కోణాలలో శోధించి, తప్పిపోయిన వారిని తల్లిదండ్రులకు అప్పగించాలని ఆదేశించారు. మహిళలు, బాలికలు, వృద్ధుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. రౌడీ షీటర్స్‌కు కౌన్సెలింగ్ ఇవ్వాలని, కేసులు ఉన్న వ్యక్తులను బైండోవర్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో కుల, మత విద్వేషాలు లేకుండా పీస్ కమిటీ సమావేశాలు నిర్వహించి, ప్రశాంత వాతావరణం ఉండేలా చూడాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ అందరి సమష్టి కృషితోనే ఇవన్నీ సాధించామని, ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. జిల్లాలో చోటు చేసుకున్న, పెండింగ్ గ్రేవ్, నాన్ గ్రేవ్, ఆస్తి సంబంధిత నేరాలలో విచారణ గురించి సర్కిల్ వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సీహెచ్ సౌజన్య, అడిషనల్ ఎస్పీ(ఏఆర్) శ్రీనివాసరావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసరెడ్డి, సబ్ డివిజన్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంతమ్మా.. ఈ దోపిడీ ఏందమ్మా!



- బుచ్చిరెడ్డిపాళెంలో గ్రావెల్ మాఫియాకు పోలీస్ బందోబస్తు
- పార్లపల్లి, అన్నారెడ్డిపాళెంలో మట్టి దోపిడీ
- ముదివర్తి రీచ్ నుంచి ఇసుక రవాణా
- ఇటుక, రియల్ వెంచర్లకు విక్రయాలు



'నా నియోజకవర్గంలో ఎక్కడా సహజ వనరుల దోపిడీ జరగకూడదు. ఇసుక, మట్టి, గ్రావెల్ అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోండి. పోలీసులు చర్యలు తీసుకోకుంటే వారిపైనే యాక్షన్ ఉంటుంది' ఇవి కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పోలీసు శాఖను ఉద్దేశించి అన్న మాటలు.

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: ఎమ్మెల్యేగా ఆమె చెప్పిన మాటలు నీటి మూటలుగా మారాయి. కోవూరు నియోజకవర్గంలో తమ్ముళ్లు సహజ వనరుల దోపిడీలో తగ్గేదేలే అంటున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా గ్రావెల్, మట్టి, ఇసుక దోపిడీ చేస్తున్నారు. ఇటీవల బుచ్చిరెడ్డిపాళెం మండలం పెనుబల్లిలో గ్రావెల్ మాఫియాకు పోలీస్ శాఖ బందోబస్తు ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది.



ఇటీవల పెనుబల్లిలో రాత్రిపూట పోలీసుల బందోబస్తుతో మట్టి తరలింపు

అక్రమ రవాణా ఇలా

కోవూరు నియోజకవర్గంలో గ్రావెల్, మట్టి మాఫియాలు తెరపైకి వచ్చాయి. మండలాల వారీగా తమ్ముళ్లు అక్రమార్జనపై దృష్టి పెట్టారు. చెరువులను చెరపడుతున్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి తవ్వకాలు చేస్తున్నారు. పెన్నా పరివాహ ప్రాంతం నుంచి ఇసుకను రాత్రివేళల్లో తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. సహజ వనరులను యథేచ్ఛగా దోపిడీ చేస్తున్నా అధికార యంత్రాంగం కళ్లప్పగించి చూస్తోంది.

కోవూరు మండలంలో

కోవూరు మండలంలోని పెన్నా నది పరీవాహక ప్రాంతంలోని వేగూరు, జమ్మిపాళెం పశువుల సంత వద్ద ఇసుకను డంపింగ్ చేసి టిప్పర్ల ద్వారా అక్రమ రవాణా సాగిస్తున్నారు. పెన్నా నుంచి రాత్రివేళల్లో ట్రాక్టర్లు, టైర్ల బండ్ల ద్వారా ఇసుకను పాయింట్ల వద్ద డంపింగ్ చేసుకుని అక్కడ నుంచి టిప్పర్ల ద్వారా అక్రమ రవాణా చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా పోలీసులు ఆవైపు కన్నెత్తి చూడరు

ఇందుకూరుపేట మండలంలో

ఇందుకూరుపేట మండలంలోని పల్లిపాడులో ఇసుక అక్రమ రవాణా సాగుతోంది. పెన్నా నుంచి ట్రాక్టర్లు, టైర్ల బండ్ల ద్వారా పాయింట్ వద్దకు తరలించి అక్కడ నుంచి అక్రమ రవాణా చేస్తున్నారు. 27 టన్నుల ఇసుకకు నెల్లూరు చేర్చేందుకు రూ.35 వేలు వరకు వసూలు చేస్తున్నారు.

ఇసుక, మట్టి, గ్రావెల్ మాఫియాలు రెచ్చిపోతున్నా అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. అక్రమాలను సహించేది లేదని ఎమ్మెల్యే చెపుతున్నా ఆమె మాటలు ఎవరూ లెక్క చేయని పరిస్థితి నెలకొంది.

ఇవీ ఉదాహరణలు

- నియోజకవర్గ పరిధిలోని విడవలూరు మండలం పార్లపల్లి చెరువును తమ్ముళ్లు చెరబట్టారు. అనుమతులు లేకుండానే చెరువులో యంత్రాలు పెట్టి మట్టిని తోడేస్తున్నారు. దాదాపు పది మీటర్ల లోతు తవ్వకాలు చేస్తున్నారు. ప్రతి రోజూ వందలాది ట్రాక్టర్ల మట్టి తరలివెళ్తోంది. ఒక్కో ట్రాక్టర్‌కు లోడింగ్‌కు రూ.500 వరకు వసూలు చేస్తున్నారు. ట్రాన్స్‌పోర్టు కాకుండా చెరువులోని మట్టికి వసూళ్లు చేసుకుంటున్నారు. నిత్యం వందలాటి ట్రాక్టర్లు మట్టిని తరలిస్తున్నాయి. చెరువుల్లో భారీగా గోతులు ఏర్పడడంతో పంటలకు నీటి పారుదల కష్టంగా ఉంటోంది. నీరున్న సమయంలో గోతుల్లో పశువులు, ఈతకు వెళ్లే చిన్నారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు
- విడవలూరు మండలంలోని అన్నారెడ్డిపాళెంలోని ప్రభుత్వ, ప్రైవేటు భూములను ఆక్రమించి గ్రావెల్, మట్టి తవ్వకాలు చేస్తున్నారు. ఇటుక బట్టీలు, రియల్ వెంచర్లకు ఈ మట్టిని విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా గ్రావెల్, మట్టి దోపిడీ చేస్తున్నారు. గతంలో దండిగుంట, వరణి గ్రామాల్లో కూడా గ్రావెల్, మట్టిని అక్రమంగా రవాణా చేసి తమ్ముళ్లు జేబులు నింపుకున్నారు.
- బుచ్చిరెడ్డిపాళెం మండలం పెనుబల్లిలో రెండు రోజుల క్రితం గ్రావెల్ మాఫియా రెచ్చిపోయింది. రాత్రివేళల్లో యంత్రాల ద్వారా తవ్వకాలు చేసి గ్రావెల్‌ను తరలించారు. స్థానిక పోలీసులు సైతం అక్రమ రవాణాకు బందోబస్తు చేయడం గమనార్హం. వందల ట్రాక్టర్లతో గ్రావెల్‌ను రియల్ వెంచర్లకు విక్రయాలు చేసుకుని తమ్ముళ్లు సొమ్ము చేసుకున్నారు. కళ్ల ముందే అక్రమ రవాణా జరిగితే పోలీసులు దగ్గరుండి వాహనాలను పంపించి వేయడం వెనుక స్థానిక ప్రజాప్రతినిధి ఒత్తిడి ఉందని ఆరోపణలు న్నాయి.



పార్లపల్లిలో రాత్రిపూట జేసీబీలతో మట్టిని తవ్వి ట్రాక్టర్‌కు లోడు చేస్తున్న దృశ్యం

స్వామి సొమ్ము సమర్పయామి!

కందుకూరు నియోజకవర్గంలో కడపలోని పుష్పగిరి మఠం మాన్యం.. ఆదాయం దేవ రహస్యంగా మారింది. ఏడాదికి రూ.లక్షల్లో రావాల్సిన ఆదాయానికి దేవదాయశాఖాధికారుల నిర్లక్ష్యంతో గండిపడుతోంది. దశాబ్దాలుగా కొందరి చేతుల్లోనే ఉన్న ఈభూములకు సంబంధించి ఎంతో కొంత కౌలు తీసుకుని కొంత దేవదాయశాఖ ఖాతాకు వేస్తూ మరికొంత అధికారులు జేబుల్లో వేసుకుంటున్నారు. ఈ విషయం ఇప్పుడిప్పుడే రైతులకు తెలియడంతో భూముల విషయం బట్టబయలవుతోంది.

కౌలు వేలానికి నోచుకోని పుష్పగిరి మఠం భూములు

- వేలం నిర్వహిస్తే ఏటా నగటున రూ.24 లక్షల రాబడి
- కందుకూరు నియోజకవర్గంలో 119.79 ఎకరాలు
- ఇప్పుడెంత వస్తుందో.. మఠానికి ఎంత వెళ్తోందో అంతా దేవ రహస్యం
- ఎప్పుడూ బహిరంగ వేలం నిర్వహించిన దాఖలాలు లేవు
- ఏళ్ల తరబడి సాగుదారుల చేతుల్లోనే భూములు
- ఏడాదికొకసారి వచ్చి రహస్యంగా కౌలు తీసుకెళ్తున్న అధికారులు


కందుకూరు మండలం పాలూరు గ్రామ పరిధిలోని పుష్పగిరి మఠం భూమిలో సాగు చేస్తున్న సరుడు మొక్కలు

కందుకూరు రూరల్: పుష్పగిరి మఠానికి కందుకూరు నియోజకవర్గంలో భూములు ఉన్న విషయం ఆయా గ్రామాల్లోని రైతులకే పూర్తిగా తెలియదు. ఏ నాడు ఈ భూములకు బహిరంగ కౌలు వేలం నిర్వహించిన దాఖలాలు లేవు. ఇవి సారవంతమైన మెట్ట, మాగాణి భూములు. కౌలు వేలం నిర్వహిస్తే ఏటా భారీగా కౌలు రాబడి వచ్చే అవకాశం ఉంది. అలాంటి భూములను పుష్పగిరి మఠం అధికారులు నిర్లక్ష్యమో లేక చేతివాటమో తెలియదు కానీ బహిరంగ కౌలు వేలం నిర్వహించడం లేదు. ఏడాదికి ఒకసారి ఆయా గ్రామాల్లో సాగు చేసుకుంటున్న రైతుల వద్ద కౌలు నగదు వసూలు చేస్తుంటారు. అది కూడా రహస్యంగా వారిని ఇతర ప్రాంతాలకు పిలిపించుకుని నగదు తీసుకెళ్తుంటారని ప్రచారం. ఏ నాడు కూడా అధికారులు భూముల వద్దకు వచ్చింది లేదు. విలువైన భూముల ఆదాయం దేవదాయశాఖ ఖజానాకు చేరడం లేదు.

బహిరంగ వేలమే లేదు

ఈ భూములకు మూడేళ్లకు ఒకసారి బహిరంగ కౌలు వేలం నిర్వహించాల్సి ఉంది. గ్రామాల్లో రైతులు పాల్గొని వేలం పాటలో పోటీ పడి కౌలు ధర పాడుకుంటారు. ఆ కౌలు ధరనే మూడేళ్ల పాటు దేవదాయశాఖ నిబంధనల ప్రకారం చెల్లించాల్సి ఉంటుంది. కానీ పుష్పగిరి మఠం భూములు కందుకూరు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో ఉన్నాయన్న విషయాలు రైతులకు తెలియకపోవడం విశేషం. బహిరంగ వేలం నిర్వహించేడప్పుడు వేలం బహిరంగ ప్రకటనలతో పాటు రెవెన్యూ అధికారులు పాల్గొని కౌలు వేలం నిర్వహించాలి. అలాంటివి జరిగిన దాఖలాలు లేవని ఆయా గ్రామాల రైతులు చెబున్నారు.

దేవదాయశాఖ ఆదాయానికి భారీ గండి

పాలూరులో ఉన్న 18.13 ఎకరాలు మొత్తం మెట్ట భూములు. వీటిలో ప్రస్తుతం సరుగుడు మొక్కలు సాగు చేస్తున్నారు. ఈ సరుగుడు మొక్కలు గతేడాది సాగు చేశారు. సరుగుడు మొక్కలు 3–4 సంవత్సరాలకు అమ్మకానికి వస్తుంది. అంటే గతేడాది వేలం నిర్వహించి ఉండాలి. కానీ మఠం అధికారులు వేలం నిర్వహించలేదు. సాగు చేసే రైతులను ఫోన్ల ద్వారా పిలిపించుకుని ఎకరానికి రూ.3 వేల నుంచి రూ.5 వేలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఇందులో అధికారులు ఎంత తీసుకుంటారో.. మఠం ఖాతాలో ఎంత వేస్తారనేది ఆ దేవుడికే ఎరుక. వాస్తవానికి ఈ భూముల చుట్టు పక్కల భూములకు ఎకరా రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు కౌలు పలుకుతోంది. మోపాడు గ్రామంలోని 22.37 ఎకరాలు ఉండగా 1.78 ఎకరాలు మాత్రమే మెట్ట భూమి. మిగిలినది మాగాణి భూమి. ఇక్కడ ఎకరాకు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు కౌలు నడుస్తుంది. ఉలవపాడు మండలం భీమవరంలో 41.89 ఎకరాలు ఉండగా 32.2 ఎకరాలు మెట్ట భూమి ఉంది. ఇక్కడ కూడా దాదాపు రూ.20 వేల వరకు కౌలు నడుస్తోంది. మిగిలిన మగాణి భూమి రూ.15 వేల వరకు కౌలు ఉంది. ఇక వలేటివారిపాళెం మండలంలోని శింగమనేనిపల్లిలో ఉన్న 31.23 ఎకరాలు మెట్ట భూ ములే. ఇక్కడ ఎక్కువగా పొగాకు సాగు చేస్తుంటా రు. ఈ భూములకు రూ.25 వేల నుంచి రూ.30 వే ల వరకు కౌలు ఉంది. ఇలా ఏడాదికి సగటున ఎకరాకు రూ.20 వేలు వంతున కౌలు నిర్దేశించినా 119. 79 ఎకరాలకు రూ.23,95,800 రాబడి వస్తోంది.

ఫీల్డ్ ఆఫీసర్ ఏమన్నారంటే..

దీనిపై పుష్పగిరి మఠం కందుకూరు ప్రాంత ఫీల్డ్ ఆఫీసర్ సిద్దయ్యను వివరణ కోరగా ఆయా గ్రామాల్లో భూముల కౌలు వేలం మూడేళ్లకు ఒకసారి నిర్వహిస్తాం. వీటి కౌలు వివరాలు రికార్డులు చూసి చెప్పాలి. భీమవరంలో భూములు ఉన్నాయి కానీ కొంత సమస్య ఉంది. సమస్య ఏంటని అడిగితే పొంతన లేని సమాధానం చెప్పారు.

ఏఏ సర్వే నంబర్లలో ఎంత భూమి ఉందంటే..

కందుకూరు నియోజకవర్గంలో పుష్పగిరి మఠానికి 119.79 ఎకరాల మెట్ట, మాగాణి భూమి ఉంది. కందుకూరు మండలం పాలూరు గ్రామంలో సర్వే నంబ ర్ 73లో 17.35 ఎకరాలు, 164/1/1ఎఫ్‌లో 0.78 ఎక రాలు మొత్తం 18.13 ఎకరాలు ఉన్నాయి. అదే విధంగా మోపాడు గ్రామంలో సర్వే నంబర్ 374లో 3 ఎకరాలు, 379లో 3.44 ఎకరాలు, 421లో 9.57 ఎకరాలు, 545లో 4.58 ఎకరాలు, 674లో 1.78 ఎకరాలు మొత్తం 22.37 ఎకరాలు. వలేటివారిపాళెం మండలం శింగమనేనిపల్లి గ్రామంలో సర్వే నంబర్ 10లో 9.53 ఎకరాలు, 233లో 8.46 ఎకరాలు, 6లో 13.24 ఎకరా లు మొత్తం 31.23 ఎకరాలు. ఉలవపాడు మండలం భీమవరం గ్రామంలో సర్వే నంబర్ 148లో 15.68 ఎకరాలు, 162లో 16.52 ఎకరాలు, 436లో 1.28 ఎకరాలు, 437లో 1.57 ఎకరాలు, 44లో 0.15 ఎకరాలు, 458లో 0.77 ఎకరాలు, 459లో 0.68 ఎకరాలు, 463 లో 1.22 ఎకరాలు, 516లో 0.95 ఎకరాలు, 518లో 0.88 ఎకరాలు, 520లో 0.39 ఎకరాలు, 574/1లో 1.63 ఎకరాలు, 574/2లో 0.17 ఎకరాలు మొత్తం 41.89 ఎకరాలు. లింగసముద్రం మండలం తిమ్మారెడ్డిపాళెం గ్రామంలో సర్వే నంబర్ 249–4లో 3.66 ఎకరాలు, 249–5లో 1.49 ఎకరాలు, 249–8లో 1.02 ఎ కరాలు మొత్తం 6.17 ఎకరాలు భూములు ఉన్నాయి.

క్లుప్తంగా

సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు

ఉదయగిరి: సీఎం చంద్రబాబుపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మండలంలోని బండగానిపల్లికి చెందిన బేరి తిరుపాల్‌రెడ్డిపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఉదయగిరి సీఐ ఎస్.వెంకట్రావు, ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఎవరైనా సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారంతో ఇతరులను కించపరుస్తూ, వర్గ వైషమ్యాలను రెచ్చగొడుతూ అసభ్యకరంగా ప్రవర్తించే సమాచారాన్ని పోస్ట్ చేస్తే గ్రూపు అడ్మిన్‌తో పాటు సంబంధిత వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్) : 128
లేయర్ (లైవ్) : 115
బ్రాయిలర్ చికెన్ : 230
బ్రాయిలర్ స్కిన్‌లెస్ : 254
లేయర్ చికెన్ : 195

పొదలకూరు నిమ్మ ధరలు (కిలో)

పెద్దవి : రూ.100
సన్నవి : రూ.50
పండ్లు : రూ.35

మృత్యు శకటమైన ఇసుక ట్రాక్టర్


వంకదారి మాల్యాద్రి మృతదేహం


వడ్డే శ్రీనివాసులు మృతదేహం

- ఇద్దరు వ్యక్తుల దుర్మరణం
- వైద్యానికి ఆస్పత్రికి వెళ్లొస్తుంటే ఘోరం
- మృతులిద్దరూ వీఆర్‌ఏలు

కలిగిరి: మితిమీరిన వేగంతో వచ్చిన ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్ మృత్యుశకటమైంది. బైక్‌పై వస్తున్న ఇద్దరిని ఢీకొనడంతో దుర్మరణం పాలయ్యారు. ఆ రెండు కుటుంబాల్లో విషాదం మిన్నంటింది. వైద్యం కోసం ఆస్పత్రికి వెళ్లి తిరిగి వెళ్తుండగా మండలంలోని పరికోట పెట్రోల్ బంక్ సమీపంలో ఈ దుర్ఘటన సోమవారం రాత్రి జరిగింది. పోలీసుల సమాచారం మేరకు.. జలదంకి మండలం కోదండరామపురం గ్రామానికి చెందిన వంకదారి మాల్యాద్రి (50), వడ్డే శ్రీనివాసులు (35) అదే గ్రామంలో వీఆర్‌ఏలుగా విధులు నిర్వర్తిస్తున్నారు. సాయంత్రం ఇద్దరు బైక్‌పై సిద్ధనకొండూరులోని వైద్యశాలకు వెళ్లి తిరిగి వెళ్తున్నారు. జలదంకికి చెందిన ఒక వ్యక్తి కుమ్మరకొండూరు వాగు నుంచి ఇసుకను కందులవారిపాళానికి అక్రమ రవాణా చేస్తున్నాడు. మితిమీరిన వేగంతో వెళ్తున్న ట్రాక్టర్ పరికోట పెట్రోల్ బంక్ సమీపంలో బైక్‌పై వెళ్తున్న వీరిని అదుపు తప్పి ఢీకొంది. దీంతో ఇదరూ తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. దీంతో ట్రాక్టర్ ఆగకుండా వెళ్లిపోవడంతో అదే మార్గంలో వస్తున్న మృతుల బంధువులు ట్రాక్టర్‌ను వెంబండించారు. దీంతో డ్రైవర్ కొంచెం దూరం ముందుకు వెళ్లి ఇసుకను అన్‌లోడ్ చేసి గుడ్లదొన వైపు వెళ్లాడు. గుడ్లదొన వద్ద ట్రాక్టర్‌ను వదిలేసి డ్రైవర్ పరారయ్యాడు. మృతులు ఇద్దరు కోదండరామపురంలో వీఆర్‌ఏలుగా విధులు నిర్వహిస్తున్నారు. దీంతో కోదండరామపురంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్ల వల్లే ప్రమాదాలంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కలిగిరి ఎస్సై ఉమాశంకర్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను వెంటనే అరెస్ట్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపండి


కలెక్టరేట్‌లో వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ ఆనంద్

- కలెక్టర్ ఆనంద్
- ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 343 అర్జీలు

నెల్లూరు (దర్గామిట్ట): ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించండి. తిరిగి అదే సమస్యపై అర్జీ వస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవు అని కలెక్టర్ ఆనంద్ హెచ్చరించారు. కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వివిధ ప్రాంతాల నుంచి 343 మంది అర్జీలు వచ్చాయి. అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయాశాఖల అధికారులకు ఆదేశాలిచ్చారు. అర్జీలు రాసుకోలేని వారి కోసం కలెక్టరేట్ ప్రాంగణంలో ఉచితంగా అర్జీలు రాసేందుకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీ కొల్లాబత్తుల కార్తీక్, సీపీఓ ఎస్.రాజు, జిల్లా రెవెన్యూ అధికారి సుస్మితారెడ్డి, జెడ్పీ సీఈఓ కన్నమనాయుడు, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి పెంచలయ్య, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా ఉద్యానశాఖాధికారి సుబ్బారెడ్డి, జిల్లా రవాణాశాఖ అధికారి చందర్, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

22 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

- రూ.64,980, మూడు కార్లు, ఆరు బైక్‌లు స్వాధీనం

నెల్లూరు సిటీ: ఓ హోటల్లో గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారని సమాచారం అందుకున్న పోలీసులు సోమవారం ఆకస్మిక దాడులు చేశారు. బీవీనగర్‌లోని వనంతోపులోని ఓ హోటల్‌పై నగర డీఎస్పీ పర్యవేక్షణలో నెల్లూరు వేదాయపాళెం పోలీస్‌స్టేషన్ సీఐ ఆర్ఎస్ కిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో తన సిబ్బందితో దాడులు చేశారు. ఆ హోటల్లోని 106, 108 రూమ్ నంబర్లలో పేకాట రాయుళ్లు పేకాట ఆడుతుండగా వారిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారిలో ఏ గోవిందు, బీ హరిబాబు, వీ సుబ్బారావు, పీ ప్రభాకర్‌రెడ్డి, టీ దుర్గారావు, ఎం.పవన్‌కుమార్, కె.ప్రభాకర్, బీ ప్రశాంత్, కె.నాగేంద్రబాబు, కె.మస్తాన్, టీ.లోకేశ్, సీ రాము, ఎన్.లక్ష్మీనారాయణ, పీ సుబ్బారావు, ఎ.బాలకృష్ణ, సీహెచ్ ప్రేమ్‌కుమార్, సీ శ్రీనివాసరావు, షేక్ మహబూబ్‌బాషా, బీ సదానంద రెడ్డి, కె మల్లికార్జున, బీ భాస్కర్, జీ మాల్యాద్రి, హోటల్ నిర్వాహకుడు సతీష్‌రెడ్డి, మేనేజర్ దుర్గాకేశవ్‌లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. వారి నుంచి రూ.64,980 నగదు, ఆరు మోటార్ సైకిళ్లు, మూడు కార్లు స్వాధీనం చేసుకున్నారు.

27న జిల్లా సీనియర్ పురుషుల ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబరులో జరగనున్న రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనే జిల్లా క్రీడాకారుల జట్టు ఎంపికలు ఈ నెల 27వ తేదీ సాయంత్రం 3.30 గంటలకు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జరుగుతాయని నెల్లూరు డిస్ట్రిక్ట్ ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి బి.చంద్రశేఖర్ సోమవారం తెలిపారు. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు తమ ఆధార్‌కార్డు, రెండు ఫొటోలతో హాజరుకావాలన్నారు. వివరాలకు 94407 42002 (బి.చంద్రశేఖర్), కోశాధికారి బి. ఉమాశంకర్ (99498 53555)లను ఆయా ఫోన్ నంబర్లలో సంప్రదించాలన్నారు.

విద్యుదాఘాతంతో వృద్ధుడి మృతి


చెంచయ్య మృతదేహం

అల్లూరు: గణేష్ నిమజ్జనోత్సవంలో అడ్డంగా ఉన్న విద్యుత్ తీగలు పక్కకు నెట్టే క్రమంలో విద్యుదాఘాతానికి గురై ఓ వృద్ధుడు మృతి చెందాడు. ఈ ఘటన అల్లూరు పిండిమిల్లు సెంటర్‌లో సోమవారం తెల్లవారుజామున జరిగింది. ఎస్సై కిశోర్‌బాబు సమాచారం మేరకు.. బండి చెంచయ్య (69) స్థానిక కన్యకాపరమేశ్వరి గుడి వద్ద వాచ్‌మెన్‌గా ఉంటూ కూలి పనులకు వెళ్తుంటాడు. ఆదివారం రాత్రి అల్లూరు తూర్పువీధిలో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జనోత్సవ ఊరేగింపులో అడ్డుగా ఉండే కరెంట్ తీగలను కర్రల సాయంతో పక్కకు జరిపే పనికి వెళ్లాడు. సోమవారం వేకువజామున 2.30 గంటల సమయంలో పిండి మిల్లు సెంటర్ వద్ద కరెంట్ వైర్లను కర్రతో ఎత్తడంతో ఒకదానికొకటి తగిలి మెయిన్ వైరు తెగి చెంచయ్య మీద పడింది. విద్యుదాఘాతంతో అక్కడికక్కడే కుప్పకూలిపోవడంతో అల్లూరు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే మృతి చెందారని డాక్టర్లు నిర్ధారించడంతో మృతదేహానికి పోస్టుమార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కంటైనర్‌ను ఢీకొన్న మినీ వ్యాన్

- వ్యక్తి మృతి, ఇద్దరికి గాయాలు


కంటైనర్ లారీని ఢీకొన్న మినీ వ్యాన్

వెంకటాచలం: ఆగి ఉన్న కంటైనర్ లారీని వెనుక నుంచి మినీ వ్యాన్ ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ ఘటన వెంకటాచలం టోల్‌ప్లాజా వద్ద సోమవారం తెల్లవారు జామున జరిగింది. గుడ్లూరుకు చెందిన మినీవ్యాన్ డ్రైవర్ అశోక్ (33), మరో డ్రైవర్ కోడిగుడ్ల కోసం చెన్నై వెళ్లారు. తిరిగి గుడ్లూరుకు వస్తుండగా సోమవారం తెల్లవారుజాము వెంకటాచలం టోల్‌ప్లాజా వద్దకు చేరుకోగానే డ్రైవర్ నిద్రలోకి జారుకోవడంతో ఆగి ఉన్న కంటైనర్ లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో మినీ వ్యాన్‌లో ఉన్న అశోక్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. వ్యాన్‌లో ప్రయాణిస్తున్న బాలిక, మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే మినీ వ్యాన్ నడుపుతున్న డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. మృతుడు అశోక్‌కు భార్య మమత, ముగ్గురు కుమారులు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకు ని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు దర్యా ప్తు చేస్తున్నారు.


గాయపడిన బాలిక

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

DIRECT FINAL YEAR

■ 10th, Inter, BA, B.Com, B.Sc, BBA, BCA, B.Lis, MA, M.Com, M.Sc, MCA, MBA, , M.Lis, Dip, B.Tech, M.Tech, M.Phil, Ph.D., BNYS, BPT, 9030030125. [T-2301]

■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com,M.Sc, MBA,MCA.Regular/lateral entry.9381287629 [T-2305]

REAL ESTATE

■ నెల్లూరు హైవేకి దగదర్తి Airport దగ్గరలో 18 అంకణాల హౌస్ ప్లాటు కేవలం 5,99,000/- చుట్టూ ఇండస్ట్రీతో ఇప్పటికి ఇప్పుడు ఇల్లు కట్టుకొనుటకు ప్లాట్స్ కలవు. సంప్ర: 99638 38341. [N-1237223]

LAND FOR SALE

■ వెంకటాచలం దగ్గర 30 ఎకరాల ల్యాండ్ అమ్మబడును. వివరాలకు సంప్రదించండి: 9949921853, 9390845455. [NA-23774]

SERVICES

BUSINESS OFFER

■ మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతి నెలా ఆదాయం కావాలా? మీ దుకాణంకి ప్రచార ప్రకటనలు జోడి చేసి ప్రతి నెలా 7000/-ఇస్తాము. Contact Numbers: 9948000371, 9948000373 [H-1241126]

WANTED

■ AIMS Hosp, Nellore Requires Pharmacy Manager (30K) / B.Pharm Pharmacists (15K & above). Salary as per credentials & Experience. Walk in Interview. Contact- CEO : 94405 83423. [NA-680]

PASSPORT LOST

I, SHAIK MUSTAQ AHMED S/o. SHAIK GHOUSE BASHA, Residing at 27-3-485, 2nd Floor, Masjeed Street, Balaji Nagar, Nellore, SPSR Nellore Dt, AP-524002. I have lost my Passport bearing No. U1737962, While I was Shifting my house to another house at Nellore. If anyone found Please inform at the above address.

■ జిరాక్స్ షాపు నందు పని చేయుటకు కంప్యూటర్ నందు అనుభవం గల Male / Female సిబ్బంది కావలెను. సంప్రదించండి:9160711786. [NA-6604]

■ అడ్మిషన్ డిపార్ట్‌మెంట్‌లో వర్క్‌కు కంప్యూటర్, టెలికాలింగ్‌లో అనుభవం గల లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత : ఏదైనా డిగ్రీ. మంచి జీతం + ఇన్సెంటివ్స్.సెల్:79934 71557, 76010 10374. [N-1246084]

■ మా సంస్థలో అనేక విభాగాలలో పని చేయుటకు అనుభవం కల్గిన మ్యారీడ్ లేడీ టెలికాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్ కూడా ఇవ్వబడును. నెల్లూరు. 90327 67447. [NA-6607]

■ SBI నందు కాంట్రాక్టు పద్ధతిలో పని చేయుటకు Attenders & BRE లు కావలెను. అన్ని రకాల ప్రభుత్వ Outsourcing/Contract ఉద్యోగాలకు సెల్: 8186060777, KCS [T-2309]

■ మీ ఇంటివద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి న్యూ రికార్డ్స్ రాయటం స్త్రీ పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం 12,000/-. ఫోన్ : 70756 56208 [V- 6560]

■ కన్సల్టెన్సీ కాదుVIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట వారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15-40 వేలు, ఫ్రీ రూమ్+భోజనం.HYD.7995365999. [HA-98562]

CHANGE OF NAME

I, SHAIK RAMTHULA (Old Name) S/o. SHAIK CHILAR SAHEB (Pass port No. H5775983), Resident of D. No.27/11/385, Gouda Hostel Center, Balaji Nagar, Nellore-524002, SPSR Nellore Dt, AP. Here by Declare that my name was Changed as SHAIK RAHAMATHULLA (New Name) S/o. SHAIK CHILAR SAHEB.

■ ఎర్రచందనం పెంపకంలో అగ్రగామి సంస్థ నందు మార్కెటింగ్ చేయుటకు రియల్ ఎస్టేట్, మార్కెటింగ్ ఏజెంట్స్ & లీడర్స్ కావలెను. అద్భుత ఆదాయం, ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర: 93901 67716 [L-517]

■ కర్నూలు జిల్లాలో గల కిమ్స్ హాస్పిటల్ క్యాంటీన్ నందు అన్ని వంటలలో అనుభవం ఉన్న వంట మాస్టర్‌గా పనిచేయుటకు భార్యభర్తలు కావలెను. ఉచిత వసతి మరియు ఉచిత భోజనం కల్పించబడును. ఆసక్తి గల వారు సంప్ర: యుగంధర్: 99499 66477. [L-796552]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును.
ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED
E.V.S. Teacher (III to V) & Wardens : Male / Female
SRI NETAJI PILOT HIGH SCHOOL
SRINIVASA AGRAHARAM, NELLORE.
Cell : 85005 52203, 94414 34138

వేర్‌హౌస్‌కు సిబ్బంది కావలెను
నెల్లూరులోని ప్రముఖ షాపింగ్‌మాల్ వేర్‌హౌస్‌లో పని చేసేందుకు ఆయా రంగాలలో అనుభవం కలిగిన సిబ్బంది (యువతీ యువకులు) కావలెను.
అకౌంట్స్ HR, సిస్టమ్ ఆపరేటర్స్(సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, బయోమెట్రిక్, బార్‌కోడ్), గోడౌన్ ఇన్‌చార్జ్, మేస్త్రీలు, సెక్యూరిటీ గార్డ్స్, బార్ కోడ్ స్టిక్కరింగ్, ఎలక్ట్రీషియన్స్
ఆసక్తి కల వారు తే 02-10-2024 బుధవారం ఉ. 10 గం॥ నుంచి సా॥ 6 గం॥ లోగా తమ పూర్తి బయోడేటాతో నేరుగా క్రింది అడ్రసుకు హాజరు కాగలరు.
పూజిత గ్రాండ్‌హోటల్, కొమ్మలగడ్డ వారి వీధి, ఎదు రాధా థియేటర్, ట్రంకు రోడ్డు, నెల్లూరు. Cell : 91002 98885

WALK - IN - INTERVIEW
జ్యూయలరీ షాపుకు సిబ్బంది కావలెను.
జ్యూయలరీ విభాగంలో మంచి అనుభవం (3సం॥) కలిగి, సేల్స్ పట్ల ఉత్సాహం చూపే 18సం॥ నుంచి - 35సం॥ల లోపు యువకులు వివిధ బ్రాంచ్‌లలో పని చేసేందుకు కావలెను.
సేల్స్ ఎగ్జిక్యూటివ్స్
IIT ఎగ్జిక్యూటివ్స్ (పెటపర్స్) (కంప్యూటర్ నాలెడ్జి కలిగిన వారు)
ఆసక్తి కల అభ్యర్థులు వారి వివరాలతో క్రింది ఫోన్ నెంబరును సంప్రదించండి.
సంప్రదించండి :
9392193680
0861-2308440

సాక్షి Smart Economic Display
Advertisement Feature

చెన్నై హాస్పిటల్స్ ఇన్‌ఫర్‌మేషన్ సెంటర్
కావేరి హాస్పిటల్స్, చెన్నై. kauvery hospital
Dr.NITHYANANDHAN
డా॥ నిత్యానందన్
M.B.B.S., MD.(Internal Medicine), D.M.
(Pulmonary and Critical Care Medicine)
(ఊపిరితిత్తుల వైద్య నిపుణులు)
ఆస్తమా, ఆయాసం, ఊపిరితిత్తులలో నెమ్ము
ఛాతి నొప్పి, ఎడతెరగని దగ్గు, తుమ్ములు
పిల్లికూతలు, గురక, గాలి పీల్చుకోవడం కష్టంగా ఉన్నా
దుమ్ము, ధూళి, బూజు వలన అలర్జీ
శీతల పానీయాలు మరియు చల్లని వాతావరణం వలన సమస్యలు
ఊపిరితిత్తుల బయాప్సీ, ఇమ్యునోథెరపీ అలర్జీ
బ్రాంకోస్కోపి, దృఢమైన బ్రాంకోస్కోపి (Rigid Branchoscopic)
EBUS (Endrobronchial Ultrasound)
Dr. S. MANIKANDA PRABHU
MBBS., (Gen. Surgery) DNB
(Peripheral Vascular Surgery), Consultant Vascular Surgery
షుగర్ వలన పాదాలు గాయపడిన
ఎర్రపుండ్లు, గాంగ్రీన్ (అల్సర్)
కాళ్ళు నరాలు ఉబ్బుగా ఉన్నా (సిరు), వాపు, దురద
పాదాలు పొడిబారుట, రంగు మారుట
బి.పి., షుగర్ ఉండి 50 సం॥ వయస్సు నిండి నరాల (వ్యారికోస్ పెయిన్స్) నొప్పులతో నడవలేక పోతున్న వారికి సదవకాశం
ముందుగా అపాయింట్‌మెంట్ తీసుకొనవలెను
తేది 27-09-2024 (శుక్రవారం) ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 3 గం॥ల వరకు
అపాయింట్‌మెంట్ కొరకు : 93999 99990, 93999 99951
24-2/395, సరస్వతి నగర్, రత్నం హైస్కూల్ ఎదురుగా యూనియన్ బ్యాంక్ ప్రక్కన, మాగుంట లే-అవుట్, నెల్లూరు

సిమ్స్ హాస్పిటల్స్, చెన్నై SIMS
చెన్నై హాస్పిటల్స్ ఇన్‌ఫర్‌మేషన్ సెంటర్
Dr. DINESH RAMASWAMY
MBBS, MS, Gen. Surg (AIIMS), M.Ch (Surgical Gastroenterologist), FIAGES
Senior Consultant - Surgical Gastroenterologist
ప్రఖ్యాత లాప్రోస్కోపిక్ వైద్య నిపుణులు
దీర్ఘకాలిక హెర్నియా, ఫెయిల్యూర్ హెర్నియా, గాల్‌బ్లాడర్‌లో రాళ్ళు, ఫైబ్రాయిడ్స్, గర్భసంచి తీయుట, కడుపులో ఇన్‌ఫెక్షన్స్, పేగులో ఇన్‌ఫెక్షన్స్ వంటి సమస్యలకు ఆధునిక పద్ధతిలో కోత లేకుండా లాప్రోస్కోపిక్ పద్ధతిలో ఆపరేషన్ చేయుట మా ప్రత్యేకత
అధిక బరువును శాశ్వతంగా బారియాట్రిక్ సర్జరీ ద్వారా తగ్గించబడును.
లివర్ సమస్యలు, జాండీస్, హెపటైటిస్ - బి, హెపటైటిస్ - సి, మలబద్ధకం, గుండెల్లో మంట, పాంక్రియాస్ సమస్యలు, పైల్స్ వ్యాధి సమస్యలు వంటి అన్ని రకముల వ్యాధులకు సత్వర పరిష్కారం అందించబడును.
Dr. SHOBANA PRIYA
MBBS, MD in Obstetrics & Gynaecology
పీరియడ్స్ సరిగా రాని వారికి, అధిక రక్తస్రావం, రక్తంతో గడ్డలు, గర్భసంచిలో గడ్డలు ఉన్న వారికి
స్త్రీలలో మూత్రం సరిగా రాని వారికి, యోని సమస్యలకు (దురద, మంట, నొప్పి)
గర్భసంచి సమస్యలు, గర్భసంచి తీసేసిన తరువాత సమస్యలకు చూడబడును.
అన్ని రకముల స్త్రీల సంబంధిత సమస్యలకు చూడబడును.
తేది 27-09-2024 (శుక్రవారం) ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 2 గం॥ల వరకు
అపాయింట్‌మెంట్ కొరకు : 93999 99990, 93999 99951
24-2/395, సరస్వతి నగర్, రత్నం హైస్కూల్ ఎదురుగా యూనియన్ బ్యాంక్ ప్రక్కన, మాగుంట లే-అవుట్, నెల్లూరు